సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుమలేశ్

రాజాపేటలో కాలేజీ ఏర్పాటు చేయాలి

రాజాపేట, జూన్ 13 : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కాలేజీ మంజూరు చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు ఎర్ర గోకుల జశ్వంత్, దగ్గుల విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

భూ భారతితో రైతు సమస్యలు పరిష్కారం

కలెక్టర్ హనుమంతరావు

భువనగిరికలెక్టరేట్, జూన్ 13 : భూ భారతి చట్టంతో రైతుల సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని రైతు లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం పెంచికల్‌పహాడ్ గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని నిర్వహణ తీరును పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న నూతన భూభారతి రెవెన్యూ చట్టం రెవెన్యూ గ్రామసభలపై రైతులు ప్రత్యేకంగా అవగాహన పెంచుకొని వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ సదస్సులు వినియోగించుకోవాలన్నారు. అధికారులు పహాణిలతో రెవెన్యూ సదస్సులకు హాజరై సమస్యలు పరిష్కార దిశగా రైతులకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. అందుకనుగుణంగా దరఖాస్తులను పూర్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ ద్వారా సహకరిస్తూ దరఖాస్తులను స్వీకరిస్తున్నామని రైతులకు తెలియజేశారు. తహసీల్దార్ అంజిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

రోడ్డు గిట్లా.. వెళ్లేదెట్లా..

ఆత్మకూరు(ఎం), జూన్ 13 : మండలంలోని పల్లెపహాడ్ నుంచి సుద్దాలకు వెళ్లే మట్టిరోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారడంతో కురిసిన వర్షంతో బురదగా మారింది. ప్రతి రోజూ ఈ రోడ్డు గుండా వెళ్లే రైతులు, వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మట్టిరోడ్డును బీటీరోడ్డుగా మార్చి సమస్యను పరిష్కరించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బాలలతో పనులు చేయిస్తే కేసులు :అదనపు కలెక్టర్

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

భువనగిరి అర్బన్, జూన్ 13: బాలలతో పనులు చేయిస్తే యజమానులపై కేసులు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని చేపట్టిన ర్యా లీని జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బాల కార్మిక చట్టాల గురించి యజమానులకు అవగాహన కల్పించాలన్నారు.

కర్మాగారాలు, ఫ్యాక్టరీ, హోటల్స్, కిరాణషాపుల్లో 18 సంవత్సరాలలోపు బాలలను పనుల్లో పెట్టుకుంటే గుర్తించి వెంటనే యాజమాన్యంపై కేసులు నమోదుతో పాటు రెండు సంవత్సరాల జైలుశిక్ష, రూ.50వేల జరిమాన విధించాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనా చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా సంక్షేమశాఖ అధికారి నర్సింహారావు, డీఆర్‌డీవో నాగిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రమణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి, సీడీపీవో శైలజ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, సఖీ విభాగం సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య పెంచాలి

అధికారులకు అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆదేశాలు

భువనగిరికలెక్టరేట్, జూన్ 13 : జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్యను పెంచాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని కళాశాల ప్రిన్సిపల్స్‌తో కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. కళాశాలల వారిగా ఇచ్చిన అడ్మిషన్ల టార్గెట్‌ను ఎన్ని అడ్మిషన్లు వచ్చాయని సమీక్షించారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి వారికి అర్థమైయేలా బోధన చేయాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విదార్థి ఇంటికి వెళ్లి ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, బోధన గురించి తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండే విధంగా పేద విద్యార్థులకు లెక్చరర్ మంచిగా చదువు చెప్పి వారి జీవితాల్లో వెలుగులు కురిపిస్తే అంత కమించిది మరొకటి ఉండదన్నారు. భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

పేద ప్రజల సొంతింటి కల సాకారం

ఇండ్ల పట్టాలను అందజేస్తున్న అనిల్ కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు

బీబీనగర్, జూన్ 13 : పేదల సొంతింటి కల సాకారం అవుతుందని, అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు మంజూరు చేయడం జరుగుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీఆర్‌జీ గార్డెన్స్‌లో 717 మంది లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులందరికీ నిలువ నీడను కల్పించాలనే గొప్ప ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, మండల స్పెషల్ అధికారి సుభాషిణి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ బాలకృష్ణగౌడ్, నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్, పొటోళ్ల శ్యామ్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రజేశ్ బాబు, ప్రభాకర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కుటుంబ యజమాని చనిపోతే రూ.20వేల సాయం

- నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం భరోసా
- అవగాహన లేమితో దక్కని ప్రయోజనం
- దరఖాస్తు చేసుకోవాలంటున్న అధికారులు

కుటుంబ యజమాని అకస్మాత్తుగా చనిపోతే.. ఆ ఫ్యామిలీ ఆర్థికంగా కుప్పకూలుతుంది. ఇలాంటి విపత్కర పరిస్థితిలో భరోసాగా నిలిచేందుకు ఓ పథకం అండగా నిలుస్తున్నది. అయితే, అసలు ఈ స్కీం ఉందన్న విషయమే ఎవరికీ తెలియకపోవడం ఎంతో మంది లబ్ధిదారులకు సాయం అందడం లేదు. కేంద్ర ప్రభుత్వం జాతీయకు టుంబ ప్రయోజన యోజన (నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం)ను అమలుచేస్తున్నది. కుటుంబ పోషకు డు చనిపోతే.. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు రూ.20వేల ఆర్థిక సాయం అందుతున్నది. ఈ పథకం గురించి ప్రజలకు అవగాహన, చైతన్యం లేకపోవడంతో దరఖాస్తు చేసుకునేవారే కరువయ్యారు.

యాదాద్రి భువనగిరి, జూన్ 13 (నమస్తే తెలంగాణ) యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇటీవల వితంతు పింఛన్ కోసం 5 వేల దరఖాస్తులు రాగా, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ పథకానికి ఒక్క దరఖాస్తు మాత్రమే రావడం గమనార్హం. ఇది నిరంతం కొనసాగే పథకం కావడంతో అర్హులుంటే దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. కుటుంబ పెద్ద 18-59 ఏండ్ల మధ్య వయసు కలిగి ఉండాలి. సహజ మరణం లేదా ప్రమాదవశాత్తు ఏదైనా మరణించిన రెండేండ్ల లోపు దరఖాస్తు చేసుకోవాలి. ఈ సాయం యజమాని భార్య లేదా అవివాహిత కుమార్తె బ్యాంక్ ఖాతాలో జమచేస్తారు. దరఖాస్తు ప్రక్రియ కోసం మండల, మున్సిపల్ అధికారులను సంప్రదించాలి. మరణ ధ్రువీకరణ పత్రం, అడ్రస్ ప్రూఫ్, రేషన్ కార్డు, గుర్తింపు రుజువు, కుటుంబ యజమాని ఐడీతోపాటు కుటుంబ సభ్యుల వివరాలు పొందుపర్చాల్సి ఉంటుంది.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం ద్వారా కుటుంబ పెద్ద చనిపోతే రూ.20 వేల ఆర్థిక సాయం అందుతుంది. దీనికి రైతుబీమాతో ఎలాంటి సంబంధం లేదు. ఇది నిరంతర పథకం. జిల్లాలో 5 వేల మంది వరకు వితంతువు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. వీలైనంత మంది దరఖాస్తు చేసుకుంటే ఆర్థిక సాయం పొందే అవకాశం ఉంటుంది. దగ్గరలోని మండల, మున్సిపల్ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలి.

వీరారెడ్డి, అడిషనల్ కలెక్టర్
యాదాద్రిభువనగిరి

స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యం

ఆలేరురూరల్, జూన్ 13 : మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యమని నాయకులు బీమగొని సంతోష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొలనుపాకలో ఎస్ వీఆర్, సిందూరు అనే పేరుతో కుటీరపరిశ్రమలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడుతల వారీగా రెండు వందల మంది మహిళలకు ఉపాధి కల్పిస్తామన్నారు. మహిళలు సుహాసిని, గీత, కవిత, అనిత, పావని, భాగ్యలక్ష్మి, రేవతి, శిరీష ఉన్నారు.

స్వయం ఉపాధిని ప్రారంభించిన బీమగొని సంతోష్‌గౌడ్

ప్రభుత్వ బడుల్లోనే జీవన నైపుణ్యాలు పెంపొందించే విద్య

రాజాపేట, జూన్ 13 : జీవన నైపుణ్యాలు పెంపొందించే విద్య సమాజానికి అవసరమని, అలాంటి విద్యా ప్రభుత్వ బడుల్లో లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్, మండలం సంఘ బంధాల మహిళా సమైక్య అధ్యక్షురాలు లత అన్నారు. శుక్రవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్ వైజర్ రమణకుమారి ఎస్ఎంసీ అధ్యక్షురాలు గుజ్జలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు పద్మ, శోభ ఉపాధ్యాయులు మమత, భార్గవి , వీవోఏ రాములు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిని నిర్మూలించాలి

వైద్య పరీక్షలు చేస్తున్న పీహెచ్‌సీ వైద్యాధికారి భార్గవి

ఆలేరురూరల్, జూన్ 13 : క్షయ వ్యాధిని నిర్మూలించాలని శారాజీపేట పీహెచ్‌సీ వైద్యాధికారి భార్గవి అన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొలనుపాకలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీ స్పూటం, ఎక్స్‌రే తదితర పరీక్షలు నిర్వహించారు. అనంతరం పెషంట్లను 102 వాహనంలో భువనగిరి జిల్లా దవాఖానకు పంపించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది యాకయ్య, కృష్ణారెడ్డి, నటేశ్, జ్యోతి, సురేశ్, రత్నాబాయి, సునీత తదితరులున్నారు.

పారిశ్రామికవేత్తల కుటుంబానికి పరామర్శ

బొమ్మలరామారం,జూన్ 12 : మండల కేంద్రంలోని ఏపీ ఎక్స్‌ప్లోసివ్ కంపెనీ యజమాని ఐలేని వెంకటేశ్వరరెడ్డిలకు ఇటీవల మాతృ వియోగం జరిగింది. శుక్రవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ పారిశ్రామికవేత్తల కుటుంబాన్ని కీసర మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాల్వోకంపెనీ యజమాని ఐలేని జయరాంరెడ్డి, రిజినెన్స్ కంపెని యజమాని ఐలేని ఇంద్రసేనారెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలగాని వెంకటేశ్ గౌడ్, కోండోజు అంజనేయులు,కట్ట శ్రీకాంత్‌గౌడ్,బి.మల్లేశం,వెంకటేశం, రమేశ్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

మొక్కలు నాటేందుకు గుంతలు సిద్ధంగా ఉంచాలి

ఆత్మకూరు(ఎం), జూన్13 : వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వి సిద్ధంగా ఉంచాలని ఎంపీడీవో రాములునాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామి సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో కాళీస్థలాలను గుర్తించి ఉపాధిహామి కూలీల చేత మొక్కలు నాటేందుకు గుంతలు సిద్ధం చేయాలన్నారు. ఏపీవో రమేశ్, ఈసీ శ్రీనివాస్, టీసీలు యాదిరెడ్డి, శ్రీశైలం, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాములునాయక్

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

డిజిటల్ క్లాస్‌లతో అత్యుత్తమ బోధన : జెడ్పీ సీసీవో శోభారాణి

తాజ్‌పూర్ పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూంను ప్రారంభిస్తున్న జెడ్పీ సీఈఓ, డీఈఓ సత్యనారాయణ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ తదితరులు

భువనగిరికలెక్టరేట్, జూన్ 13 : ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించి విద్యార్థులకు మెరుగైన బోధన అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని జెడ్పీ సీఈఓ శోభారాణి సూచించారు. శుక్రవారం తాజ్‌పూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆర్ఎస్‌కే ఫౌండేషన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూంలు, స్మార్టుటీవీలను జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని, అత్యుత్తమ ప్రమాణాలతో పాఠశాలలు ఉంటాయని అన్నారు. విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాల అభివృద్ధి, మౌలిక సౌకర్యాలతో పాటు విద్యార్థులను అనునిత్యం ప్రోత్సహిస్తున్న దాత శ్రీనివాస్ కృషి ఎంతో గొప్పదన్నారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, ఎంపీడీవో సీహెచ్ శ్రీనివా స్‌రావు, ఎంఈవో నాగవర్ధన్‌రెడ్డి, మాజీ ఉపస ర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఓరుగంటి రమ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE

★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

SSC MEMO పోయినది

★ చిలుముల త్రివేణి, D/o. చిలుముల క్రిష్ణయ్య, R/o. H.No. 5-48/3, లక్ష్మీపురం (గ్రా), తిప్పర్తి (మం), నల్లగొండ జిల్లా. నా యొక్క ఒరిజినల్ SSC MEMO (Reg.No: 1829100762) పోయినది. దొరికిన వారు సం॥ 7675013207

FOR SALE

★ సూర్యాపేట పాత మెయిన్ రోడ్డులో 600 చ॥గజాల నాగేంద్ర కిరాణం, శ్రీనివాసు అపరాల షాపు వెనుక Sale / Development చేయుటకు గలదు. సంప్ర : 9848948440

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ: 9182777625, 9182777635		దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777630	చౌటుప్పల్ : 9182777638

సర్వీస్ రోడ్డు పనులు పూర్తి చేయాలి

చౌటుప్పల్ , జూన్ 13 : పట్టణ కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. గత నాలుగు నెలల క్రితం పనులు చేపట్టి అవి నేటికి పూర్తి చేయడం లేదన్నారు. దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా నూతనంగా నిర్మిచిన డ్రైనేజీ పనుల్లో నాణ్యత లోపించి వాహనాలు వెళ్లితే కూలుతున్నాయని మండిపడ్డారు. తక్షణమే కంట్రాక్టర్లు త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. నిరసన కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి శేఖర్‌రెడ్డి, మున్సిపాలిటీ కార్యదర్శి మోహన్‌రెడ్డి, నాయకులు రామలింగం, వెంకటేశ్, రాములు, యాదయ్య, నర్సింహ, భిక్షపతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ నాయకులు

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

మోత్కూరు, జూన్ 13: వెంకటేశ్వర కాలనీలో కొలువుదీరిన వేంకటేశ్వరస్వామి -గోదాదేవిపద్మావతి అమ్మవార్ల కల్యాణం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి దేవస్థానం మూడో వార్షికోత్సవం సందర్భంగా కల్యాణోత్సవం జరిపారు. అర్చకులు నర్సింహాచార్యులు, అరుణాచార్యులు వెంకటరమణచార్యులు, లక్ష్మణమూర్తిశర్మల వేద మంత్రోచ్చరణ నడుమ వేడుకను నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాత ఎగమాటి అరుణ రాంరెడ్డి యాగశాల నిర్మాణానికి రూ.3 లక్షల విరాళం ప్రకటించారు. దాత సూరం సోమిరెడ్డి అర్చకుల నివాసం కోసం రూ.25 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముప్ప వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమ వెంకటేశ్వర్లు, కోశాధికారి ఆమనగంటి వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి, మల్లేశ్, జయశ్రీ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకోవాలి

ఆత్మకూరు(ఎం),జూన్13 : బడీడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకోవాలని పల్లెర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన దుస్తులు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు వెంకటనర్సయ్య, శంకర్, విజయ్‌కుమార్, రవీందర్, సమీనాబేగం, విజయ తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడీలో ఎగ్ బిర్యానీ

రాజాపేట, జూన్ 13 : మండలంలోని కుర్రారం అంగన్ వాడీ కేంద్రంలో ప్రభుత్వం మెనూ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. సందర్భంగా మెనూ మార్పులో భాగంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ఎగ్ బిర్యానీని అందజేశారు. అంగన్ వాడీ టీచర్ స్వప్న మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల్లో వారానికి రెండుసార్లు ఎగ్ బిర్యానీ అందజేస్తున్నట్లు తెలిపారు.

భవన నిర్మాణ కూలీ మృతి

వలిగొండ, జూన్13: భవన నిర్మాణ పనికి కూలీగా వెళ్లిన వ్యక్తి పనిచేస్తున్న చోట ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందిన ఘటన మండలంలోని వేములకొండ గ్రామంలో చోటు చేసుకుంది. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నపాక బాబు అనే వ్యక్తి ఎన్నారంలో నివాసం ఉంటూ భవన నిర్మాణ పనులకు దినసరికూలీగా వెళ్లి పనిచేస్తున్నాడు. శుక్రవారం వేములకొండలో భవన నిర్మాణ పనులకు వెళ్లి ప్రమాదవశాత్తు అకస్మాత్తుగా కిందపడి మృతి చెందాడు. ఘటన స్థలానికి చెరుకున్న పోలీసులు మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.